RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

27 అక్టోబర్ 2022

గురువారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :239

ఎడిటర్: ఎస్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను....

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్టంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

8142325167

## కాంగ్రెస్ అధ్యక్షుడిగా
# మల్లికార్జున ఖర్గే ప్రమాణం

**న్యూఢిల్లీ,** : తనను సామాన్య స్థాయి నుంచి ఈ స్థాయికి తీసుకువచ్చింది పార్టీనేనని కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఆయన బుధవారం పార్టీ బాధ్యతలు స్వీకరించారు. శతాధిక కాంగ్రెస్ పార్టీకి కొత్త అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే బాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం ఆ పదవిలో కొనసాగిన సోనియా గాంధీ నుంచి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన పార్టీ అంతర్గత ఎన్నికల్లో సీనియర్ నేత శశిథరూర్‌పై ఖర్గే విజయం సాధించిన విషయం తెలిసిందే. నూతన అధ్యక్షుడికి సోనియా, రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు. 'ఖర్గేజీ ఎంతో అనుభవం కలిగిన నేత. కష్టించే తత్వంతో సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్ష హెూదాకు చేరుకున్నారు. ఆయన పార్టీలో ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తారు' అని సోనియా అన్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనను సామాన్య స్థాయి నుంచి ఈ స్థాయికి తీసుకువచ్చింది పార్టీనేనన్నారు. పార్టీ సిద్ధాంతాలు ముందుకు తీసుకెళ్లడమే తన ముందున్న లక్ష్యమని వెల్లడించారు. బాధ్యతల నిర్వహణలో ప్రతిఒక్కరి సహకారం తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా బీజేపీ నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. రాహుల్ నేతృత్వంలో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తోన్న భారత్ జోడో యాత్రకు విశేష స్పందన వస్తోందని చెప్పారు.

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ స్థానంలో స్టీరింగ్ కమిటీ**
**-ఖర్గే కీలక నిర్ణయం**



అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున ఖర్గే తొలి రోజే కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ అత్యున్నత నిర్ణయాక మండలిగా ఉన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ స్థానంలో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్, రాహుల్ గాంధీతో పాటు 47 మంది ఈ స్టీరింగ్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. పార్టీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (బి) ప్రకారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ స్థానంలో తక్షణ నిర్ణయాల కోసం స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. పార్టీ మాజీ అధ్యక్షులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ కూడా ఈ స్టీరింగ్ కమిటీ సభ్యులుగా ఉన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఏకే ఆంటోనీ, అభిషేక్ మను సింఘ్వి, ఆనంద్ శర్మ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్, ముకుల్ వాస్నిక్, చిందంబరం, రణ్‌దీప్ సూర్జేవాలా, అధిర్ రంజన్ చౌదరి, దిగ్విజయ్ సింగ్, మాణికం ఠాగూర్, సల్మాన్ ఖుర్షీద్ వంటి వారు స్టీరింగ్ కమిటీలో చోటు దక్కించుకున్నారు.

వివరాలు2లో..

## కరెన్సీ నోట్లపై దేవుళ్ల చిత్రాలు

ప్రధాని మోదీకి కేజ్రీవాల్ విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, అక్టోబర్26 ) :** మనం ఎంత శ్రమించినా మన ప్రయత్నానికి దేవుడి ఆశీస్సులు కూడా ఉండాలన్నారు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్. అందు కోసం ప్రధాని నరేంద్ర మోడీకి ఓ అభ్యర్థన చేశారు. కొత్త కరెన్సీ నోట్లపై మహాత్ముడి చిత్రంతో పాటు లక్ష్మి, విఘ్నేశ్వరుడి దేవతా రూపాలను ఉంచాలని కోరారు. 'కొత్త కరెన్సీ నోట్లపై ఒకవైపు మహాత్మా గాంధీ చిత్రాన్ని, మరోవైపు దేవతా మూర్తులు లక్ష్మి, గణేశుడి రూపాలను ఉంచొచ్చు. దేవతల చిత్రాలు ఉంచడం వల్ల దేశం అభివృద్ధి మార్గంలో పయనిచేందుకు ఉపయోగపడుతుంది. మనం శ్రమించినా.. దైవం ఆశీస్సులు లేకపోతే మన ప్రయత్నాలు ఫలించవు. అందుకే నోట్లపై వారి రూపాలు చిత్రించాలని ప్రధాని మోదీని అభ్యర్థిస్తున్నాను. ఇండోనేషియాలో ముస్లిం జనాభా అధికంగా ఉన్నప్పటికీ ఆ దేశ నోట్లపై గణేశుడి చిత్రం ఉంటుంది. ఇండోనేషియానే చేయగలిగినప్పుడు.. మన వల్ల ఎందుకు కాదు? డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణిస్తుండటంతో దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించేందుకు మన ప్రయత్నాలతో పాటు దేవుడి ఆశీస్సులు కూడా అవసరం" అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. దీనిపై త్వరలో ప్రధాని మోడీకి లేఖ రాస్తానని వెల్లడించారు.

**కేజ్రీవాల్ కొత్త ముసుగు ధరించారు: బీజేపీ**

'దేవుళ్ల గురించి ఆప్ నేతల మాటతీరు వేరేగా ఉండేది. వారు ఇంకా పార్టీలోనే కొనసాగుతున్నారు. ఎన్నికల వేళ ఇప్పుడు

వివరాలు2లో..

## భారీ 'ఆపరేషన్ ఆకర్ష్'ను అడ్డుకున్న
# సైబరాబాద్ పోలీసులు...

- నలుగురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వల వేసిన ముఠా
- ఒక్కొక్కరికి రూ.100 కోట్లు ఇస్తామని ముఠా ఆఫర్
- ఓ ఫామ్ హౌజ్ వేదికగా సంప్రదింపులు
- ప్రలోభాలపై పోలీసులకు సమాచారం ఇచ్చిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- పక్కా సమాచారంతో దాడి చేసిన సైబరాబాద్ పోలీసులు
- ఆపరేషన్ లో స్వయంగా పాల్గొన్న సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

వివరాలు2లో..



## మునుగోడు ఉప ఎన్నిక కోసం
# బీజేపీ మేనిఫెస్టో రిలీజ్

**హైదరాబాద్** :మునుగోడు డెవలప్?మెంట్ కోసం బీజేపీ మాస్టర్ ప్లాన్ రెడీ చేసింది. నియోజకవర్గ అభివృద్ధి కోసం కోసం తీసుకునే చర్యలను వివరిస్తూ ఆ పార్టీ మేనిఫెస్టో విడుదల చేసింది. 500 రోజుల్లో మునుగోడును సమగ్రంగా అభివృద్ధి చేస్తామని బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. కేంద్రం పెద్దలతో మాట్లాడే ఈ హామీలు ఇస్తున్నట్లు చెప్పారు. తెలంగాణకు బీజేపీయే శ్రీరామ రక్ష

వివరాలు2లో..



## నాగోల్ ఫ్లైఓవర్‌ను
## ప్రారంభించిన మంత్రి కేటీఆర్

**హైదరాబాద్ లో అందుబాటులోకి మరో ఫ్లైఓవర్**

**ఆరు లేన్లు, 990 మీటర్ల పొడవుతో నిర్మాణం**
**ఎస్ఆర్ డీపీలో భాగంగా 143.58 కోట్ల ఖర్చుతో పూర్తి**



**హైదరాబాద్** :హైదరాబాద్ లో ట్రాఫిక్ కష్టాలు తప్పించేందుకు మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. నాగోల్ లో దాదాపు రూ.143.58 కోట్ల వ్యయంతో చేపట్టిన ఫ్లైఓవర్ ను ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ బుధవారం ప్రారంభించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి తెలంగాణ ప్రభుత్వం, జీహెచ్ఎంసీ సంయుక్తంగా చేపట్టిన వ్యూహాత్మక రహదారి అభివృద్ధి పథకం (ఎస్ ఆర్ డీపీ)లో భాగంగా నిర్మించిన ఆరు లైన్ల ఈ ఫ్లైఓవర్ 990 మీటర్ల పొడవు ఉంది. నాగోల్%--%సికింద్రాబాద్ మార్గంలో ఉన్న ఈ ఫ్లైఓవర్ ను 143.58 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం తర్వాత మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్

వివరాలు2లో..

## కాళేశ్వరం అవినీతిపై రాహుల్ గాంధీకి
# లేఖ రాసిన వైఎస్ షర్మిల

- కేసీఆర్ కుటుంబాన్ని కాళేశ్వరం సస్యశ్యామలం చేసిందన్న షర్మిల
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో దేశంలోనే అతిపెద్ద కుంభకోణం జరిగిందని వెల్లడి
- పాదయాత్రలో కాళేశ్వరం అవినీతిపై మాట్లాడాలని రాహుల్ కు వినతి

వివరాలు2లో..



## బీజేపీ నేతల
## అబద్దాలు నమ్మొద్దు



**హైదరాబాద్** :మునుగోడు: బీజేపీ నేతలు చెప్పేవన్నీ అబద్దపు మాటలని మంత్రి హరీశ్‌రావు కొట్టిపారేశారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తెస్తామంటున్న బీజేపీ నేతల మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఇవాళ మునుగోడులో మీడియా సమావేశంలో మాట్లాడిన హరీశ్‌రావు.. తెలంగాణలో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలకు రూ.24 వేల కోట్లు ఇవ్వాలని దేశంలోనే అత్యున్నత ప్రభుత్వ విభాగమైన నీతీ ఆయోగ్ అప్పట్లో చెప్పిందని, అయినా కేంద్రం మాత్రం 24 పైసలు కూడా ఇవ్వలేదని మంత్రి గుర్తుచేశారు. అలాంటి కేంద్రం నుంచి బీజేపీ నేతలు నిధులు తెస్తామంటే జూటా మాటలు కావా..? అని ఆయన ప్రశ్నించారు.అదేవిధంగా సత్వర సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణం అంటూ బీజేపీ ఇస్తున్న హామీపై కూడా మంత్రి హరీష్‌రావు విమర్శలు గుప్పించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఎంతో తేల్చమని ఎనిమిదేండ్లుగా అడుగుతున్నా కేంద్రం తేల్చలేకపోయిందని, దీనిపై ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రంలో ఎంతో మందిని కలిసి విజ్ఞప్తి చేసినా ఫలితం దక్కలేదని ఆయన చెప్పారు. ఎనిమిదేండ్ల నుంచి కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి వాటా తేల్చలేని బీజేపీ పెద్దలు.. సత్వర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఎలా పూర్తిచేస్తరని ఎద్దేవా చేశారు.

## పథకాల అమలుపై మంత్రి జగదీష్ వ్యాఖ్యలు సరికాదు



**హైదరాబాద్** :ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా మునుగోడులో కూడా ఇండ్లు మంజూరు చేపిస్తామని మునుగోడు బైపోల్ బీజేపీ స్టీరింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ 4 కోట్ల ఇండ్లు కట్టించారని ఆయన చెప్పారు. మహిళలు, యువత తమ సొంతంగా ఏదైనా పనిచేసుకునేందుకు కేంద్రం ముద్ర లోన్ ద్వారా రుణాలు ఇస్తోందని చెప్పారు. ఇప్పుడు మునుగోడులో బీజేపీ గెలిస్తే.. కేంద్రంతో మాట్లాడి ఇక్కడి మహిళలు, యువతకు ముద్ర లోన్ ఇప్పిస్తామని వివేక్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయంలో మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై వివేక్ వెంకటస్వామి ఘాటుగా స్పందించారు.
కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని

వివరాలు2లో..

# భారీ 'ఆపరేషన్ ఆకర్ష్'ను అడ్డుకున్న సైబరాబాద్ పోలీసులు...

-1 పేజి తరువాయి

తెలంగాణలో హోరాహోరీగా సాగుతున్న మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు బుధవారం ఓ భారీ ఆపరేషన్ ఆకర్ష్ ను అడ్డుకున్నారు. తెలంగాణలో అధికార పార్టీ టీఆర్ఎస్ కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టేందుకు యత్నించిన ఓ ముఠాను సైబరాబాద్ పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పోలీసులకు చిక్కిన వారిలో ఢిల్లీకి చెందిన రామచంద్ర భారతి అలియాస్ సతీశ్ శర్మ, తిరుపతికి చెందిన సింహయాజులు, హైదరాబాద్ లో దెక్కన్ ప్రైడ్ పేరిట హోటల్ నడుపుతున్న అంబర్ పేటకు చెందిన నందకుమార్ లు ఉన్నారు. టీఆర్ఎస్ కు చెందిన అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిలతో మొయినాబాద్ లోని ఫామ్ హౌజ్ వేదికగా నిందితులు ఇప్పటికే చర్చలు జరిపారు. ఈ చర్చల అనంతరం ఎమ్మెల్యేలే స్వయంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రకు సమాచారం ఇచ్చారు. దీంతో తన బలగాలతో కలిసి స్టీఫెన్ రవీంద్ర స్వయంగా రంగంలోకి దిగి... ముఠాలోని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఫామ్ హౌజ్ పై దాడి సందర్భంగా ముగ్గురు నిందితులు పట్టుబడగా... వారి వద్ద నుంచి బ్యాగుల్లో కుక్కిన కరెన్సీ కట్లలను పెద్ద మొత్తంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తాము చెప్పినట్లుగా పార్టీ ఫిరాయిస్తే... ఒక్కొక్కరికి రూ.100 కోట్ల చొప్పున డబ్బు ఇస్తామని, డబ్బుతో పాటు కాంట్రాక్టులు, పదవులు కూడా ఇస్తామని నిందితులు ప్రలోభపెట్టినట్లు సమాచారం. ఈ బేరసారాలు ఓ ఫామ్ హౌజ్ లో జరిగినట్టు తెలుస్తోంది. ఈ ప్రలోభాలు బీజేపీ నుంచే వచ్చాయని వార్తలు వచ్చినా... దానిపై స్టీఫెన్ రవీంద్ర ఎలాంటి వివరాలు వెల్లడించలేదు.

## కాళేశ్వరం అవినీతిపై రాహుల్ గాంధీకి లేఖ రాసిన వైఎస్ షర్మిల

-1 పేజి తరువాయి

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల బుధవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి ఓ లేఖ రాశారు. తెలంగాణలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని, ఆ కుంభకోణంపై మాట్లాడాలని ఆమె రాహుల్ గాంధీని తన లేఖలో కోరారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబాన్ని సస్యశ్యామలం చేసిన ప్రాజెక్టుగా కాళేశ్వరాన్ని ఆమె అభివర్ణించారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి ఎత్తిపోతలకు వ్యతిరేకంగా తాను పోరాటం చేస్తున్నానని రాహుల్ కు రాసిన లేఖలో షర్మిల పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తరఫున పాదయాత్ర చేస్తున్న వే... దేశంలోనే అతిపెద్ద కుంభకోణం గురించి మాట్లాడాలని ఆమె రాహుల్ గాంధీని కోరారు. ఇటీవలే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై ఢిల్లీకి వెళ్లిన ఆమె కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే ప్రమాణం

-1 పేజి తరువాయి

తెలుగు రాష్ట్రాల నుంచి సుబ్బరామిరెడ్డికి ఈ కమిటీలో చోటు దక్కింది. జి -23 వర్గంలో ఉన్న ఆనంద్ శర్మ, ముకుల్ వాస్నిక్‌కు సైతం ఈ కమిటీలో చోటు దక్కింది. అంతకు ముందు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులంతా కొత్త కమిటీ ఏర్పాటుకు వీలుగా తమ పదవులకు రాజీనామా చేశారు.

## నాగోల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్

-1 పేజి తరువాయి

నగరం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. నగర విస్తరణకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. నగరంలో సరైన మౌలిక వసతులు కల్పించకపోతే బెంగళూరు మాదిరిగా ఇక్కడి ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ట్రాఫిక్ రద్దీ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకునే ఎస్ఆర్ డీపీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ పథకంలో భాగంగా ఇప్పటికే రూ. 8052 కోట్లతో 47 ప్రాజెక్టులు చేపట్టామని కేటీఆర్ వెల్లడించారు. ఎస్ ఆర్ డీపీ కింద నగరంలో ఇప్పటి వరకూ 32 ప్రాజెక్టులు పూర్తయ్యాయని వెల్లడించారు. మరో 16 ఫ్లైఓవర్లు నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. ఉప్పల్, ఎల్బీనగర్ ప్రాంతాల్లోనే 16 ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. రెండవ దశలో 12 ప్రాజెక్టులను చేపడతామని ఆయన చెప్పారు.

## పథకాల అమలుపై మంత్రి జగదీష్ వ్యాఖ్యలు సరికాదు

-1 పేజి తరువాయి

గెలిపిస్తే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని జగదీష్ రెడ్డి మాట్లాడటం సరైంది కాదన్నారు. పథకాలు మీ ఇంటి నుంచి ఇవ్వడం లేదన్నారు. వడ్లు కొనను అని చెప్పినప్పుడు కేసీఆర్ మెడలు వంచి ఎలా కొనుగోలు చేపించామో.. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయించి తీరుతామని చెప్పారు. ఇండ్లు లేని పేదలకు తన సొంత డబ్బులతో ఇండ్లు కట్టించి ఇచ్చిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇచ్చే డబ్బులు ఆపినా తన సొంత డబ్బులు ఇస్తానని రాజగోపాల్ ముందుకు వచ్చారని వివేక్ చెప్పారు. మునుగోడులో రాజగోపాల్ రెడ్డిని గెలిపించి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలు అభివృద్ధి చెందాలని వివేక్ వెంకటస్వామి ఆకాంక్షించారు.

## కరెన్సీ నోట్లపై దేవుళ్ల చిత్రాలు

-1 పేజి తరువాయి

కొత్త యత్నాలు చేస్తున్నారు. రామ మందిరాన్ని వ్యతిరేకించిన వారు, కశ్మీరీ పండిట్ల వలసలు అబద్ధమని వ్యాఖ్యానించిన వారు ఇప్పుడు కొత్త ముసుగు ధరించారు. ప్రస్తుతం కేజ్రీవాల్ రాజకీయాలు యూ టర్న్ తీసుకుంటున్నాయని బీజేపీ నేతలు కేజ్రీవాల్ సూచనను తీవ్రంగా విమర్శించారు.

## ఖర్గే కీలక నిర్ణయం..సీడబ్ల్యూసీ స్థానంలో స్టీరింగ్ కమిటీ

**హైదరాబాద్ అక్టోబర్ 26 :** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున ఖర్గే తొలిరోజే కీలక నిర్ణయం తీసుకున్నారు. 47 మందితో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్ సహా జీ23 సభ్యులకూ ఈ కమిటీలో చోటు కల్పించారు. పార్టీ అత్యున్నత నిర్ణాయక విభాగం సీడబ్ల్యూసీ స్థానంలో స్టీరింగ్ కమిటీ పనిచేయనుంది. స్టీరింగ్ కమిటీ ఏర్పాటుకు అనుకూలంగా సీడబ్ల్యూసీ సభ్యులు ఇవాళ ఉదయమే రాజీనామా చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి సుబ్బరామిరెడ్డికి ఈ కమిటీలో చోటు దక్కింది.

కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడిగా ఎన్నికైన మల్లికార్జున ఖర్గే ఇవాళే బాధ్యతలు చేపట్టారు. సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంక సమక్షంలో జాతీయాధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు. 24ఏళ్ళ తర్వాత గాంధీయేతర కుటుంబానికి చెందిన వ్యక్తి మొదటిసారిగా కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం విశేషం. కర్ణాటకకు చెందిన మల్లిఖార్జున్ ఖర్గే 27 ఏళ్ళ వయసులోనే రాజకీయాల్లోకి వచ్చారు. 1972లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. 10సార్లు శాసనసభకు ఎన్నికై రికార్డు సృష్టించిన ఆయన... 2009 నుంచి 2019 వరకూ లోక్ సభకు ప్రాతినిధ్యం వహించారు. ఏఐసీసీ అధ్యక్ష పదవికి పోటీ చేసే ముందు ఆయన రాజ్యసభలో విపక్షనేతగా ఉన్నారు. తనపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ ఖర్గే కృతజ్ఞతలు తెలియజేశారు. తనను సామాన్య స్థాయి నుంచి ఈ స్థాయికి తీసుకొచ్చింది పార్టీనేనన్నారు. పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడమే తన ముందున్న లక్ష్యమని వెల్లడించారు. బాధ్యతల నిర్వహణలో ప్రతిఒక్కరి సహకారం తీసుకుంటానని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేవిధంగా బీజేపీ నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు.

## మునుగోడు ఉప ఎన్నిక కోసం బీజేపీ మేనిఫెస్టో రిలీజ్

-1 పేజి తరువాయి

అన్న ఆయన.. రాష్ట్రం బాగుపడాలంటే తమ వల్లే సాధ్యమని చెప్పారు. కనీసం రోడ్లు వేయిద్దామన్నా.. కాంట్రాక్టర్లు టెండర్లు వేసే పరిస్థితి లేదని రాజగోపాల్ వాపోయారు. నియోజకవర్గంలో రూ.200 కోట్లతో రోడ్లు వేయిస్తామని రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. ఇందుకు అవసరమైన నిధులు ఇచ్చేందుకు నితిన్ గడ్కరీ అంగీకరించినట్లు చెప్పారు. చేనేత కార్మికులకు టెక్స్ టైల్ పార్కు, చౌటుప్పల్ లో రూ. 25 కోట్లతో ఐటీఐ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఫ్లోరైడ్ అధికంగా ఉన్న మునుగోడులో సమస్య పరిష్కారానికి ఫ్లోరైడ్ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మర్రిగూడలో నవోదయ పాఠశాల ఏర్పాటుకు ప్రయత్నిస్తానని చెప్పారు. రూ.100 కోట్లతో మూసీ నీళ్లను చౌటుప్పల్ లోని గ్రామాలకు ఎత్తి పోసే పథకాన్ని తీసుకొస్తామని రాజగోపాల్ స్పష్టం చేశారు. నిరుద్యోగుల కోసం నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కోమటిరెడ్డి రాజగోపాల్ ప్రకటించారు. నిరుద్యోగులకు జాతీయ బ్యాంకుల ద్వారా రుణాలు అందించడంతో పాటు వీధి వ్యాపారులకు రూ.10 వేల సాయం అందిస్తామని చెప్పారు. చౌటుప్పల్?లో ఈఎస్ఐ హాస్పిటల్ తో పాటు రూ. 100 కోట్లతో క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అమృత్ సరోవర్ పథకం కింద వాటర్ ట్యాంకులు నిర్మించి తాగు నీటి కష్టాలు దూరం చేస్తానని మాట ఇచ్చారు.

## 'అమృతగాథ' పుస్తకం ఆవిష్కరించిన మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబర్26 :** స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రను కళ్లకు కడుతూ 'ఈనాడు' అందించిన స్ఫూర్తిదాయక కథనాల సంకలనాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఆవిష్కరించారు. జాతి కోసం ప్రాణాలు పణంగా పెట్టిన యోధుల చరిత్రను నవతరానికి తెలియజెప్పే ప్రయత్నం అద్భుతమని కొనియాడారు. 'అమృత గాథ' పుస్తకం ఆవిష్కరించిన మోడీ ఈనాడుపై ప్రశంసలు కురిపించారు. భారత స్వాతంత్ర్య అమృతోత్సవాల సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక కథనాలను.. తెలుగు పాఠకుల అభిమాన పత్రిక 'ఈనాడు' సంకలనం చేసింది. యోధుల వీరగాథలతో సంకలనం చేసిన "అమృతగాథ" పుస్తకాన్ని, ఇవే కథనాలతో ఆంగ్లంలో తీర్చిదిద్దిన "ది ఇమ్మోర్టల్ సగా" పుస్తకాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఆవిష్కరించారు. ఢిల్లీలోని ప్రధాన మంత్రి కార్యాలయంలో అరగంట పాటు జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ఈనాడు ఎండీ సీ.హెచ్. కిరణ్, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, రామోజీ ఫిల్మ్ సిటీ ఎండీ విజయేశ్వరి హాజరయ్యారు.

## నేడు మక్తల్‌లో భారత్ జోడో యాత్ర పున:ప్రారంభం



**హైదరాబాద్ అక్టోబర్ 26 :** రాహుల్ గాంధీ 'భారత్ జోడో' యాత్ర తెలంగాణలో మళ్లీ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఉదయం 6.30 గంటల నుంచి భారత్ జోడో యాత్రను రాహుల్ గాంధీ కొనసాగిస్తారు. పాదయాత్రను నిలిపివేసిన మక్తల్ నుంచే యాత్రను తిరిగి ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా రాహుల్ గాంధీ బుధవారమే మక్తల్?కు చేరుకుంటారు. ఈ నెల 23 న రాయచూర్ నుంచి రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర తెలంగాణలోకి ప్రవేశించింది. అయితే ఒక్కరోజు యాత్ర చేసిన రాహుల్ గాంధీ...కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఖర్గే ప్రమాణ స్వీకారోత్సవంతో పాటు దీపావళి కోసం మూడు రోజులు బ్రేక్ తీసుకున్నారు. తిరిగి గురువారం ఉదయం నుంచి యాత్ర మొదలుపెట్టనున్నారు.

27న యాత్ర ఎక్కడి నుంచి ఎక్కడి వరకు..

మక్తల్ నుంచి యాత్రను ప్రారంభించనున్న రాహుల్‌గాంధీ తొలుత కన్యాకాపరమేశ్వరీ ఆలయాన్ని దర్శించుకుంటారు. అనంతరం పెద్దచెరువు, దండు క్రాస్, గొల్లపల్లి క్రాస్‌రోడ్డు, కాచ్‌వార్ మీదుగా జక్లేర్ వరకు యాత్ర చేస్తారు. అక్కడ మధ్యాహ్న భోజనం చేస్తారు. ఆ తర్వాత కొద్దిసేపు విరామం తీసుకుని.. తిరిగి సాయంత్రం 4 గంటలకు యాత్రను ప్రారంభిస్తారు. జక్లేర్ ఎక్స్‌రోడ్, గుడిగండ్లలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారు. ఈ మీటింగ్ తర్వాత ఎలిగండ్లలోని బాలాజీ ఫ్యాక్టరీ సమీపంలో రాహుల్ బస చేయనున్నారు.

**16 రోజుల పాటు యాత్ర**

తెలంగాణలో రాహుల్ గాంధీ 16 రోజుల పాటు యాత్ర చేయనున్నారు. మొత్తం 19 అసెంబ్లీ, 7 పార్లమెంట్ నియోజకవర్గాల మీదుగా 375 కిలోమీటర్లు నడవనున్నారు. ఈ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ పలు ప్రాంతాల్లో మీటింగ్‌లలో పాల్గొననున్నారు. రోజుకు సగటున 20 నుంచి 25 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర చేయనున్నారు. యాత్ర కోసం తెలంగాణ కాగ్రెస్ ఏర్పాట్లు పూర్తి చేసింది. యాత్రను సమన్వయం చేసేందుకు రాష్ట్ర కాంగ్రెస్ 10 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది.

సెప్టెంబర్ 7 నుంచి యాత్ర సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారిలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను ప్రారంభించారు. తమిళనాడు, కేరళ, ఏపీ, కర్ణాటకలలో భారత్ జోడో యాత్రను పూర్తి చేసిన రాహుల్... తెలంగాణలోకి ఈనెల 23న ప్రవేశించారు.

## వెలమ యూత్ వైస్ చైర్మన్ గా కార్తిక్ రావు



**కూకట్ పల్లి, అక్టోబర్ 26 ):** ఆలిండియా వెలమ సంఘం అసోసియేషన్ యూత్ వైస్ చైర్మన్ గా కూకట్ పల్లికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావు కార్తీక్ రావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆలిండియా వెలమ సంఘం అధ్యక్షులు పాపారావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం కార్తీక్ రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు ఆలిండియా వెలమ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ పెద్దలు తెలియజేసిన పనులను తూచా తప్పకుండా చేస్తానని, సంఘ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తూ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని తెలిపారు.

## టీఆర్ఎస్ ఎమ్మెల్యేల సమాచారంతోనే రైడ్ చేశాం



**హైదరాబాద్ అక్టోబర్ 26 :** తెలంగాణలో బీజేపీ ఆకర్ష్ బెడిసికొట్టింది. మునుగోడు ఎన్నికల్లో గెలిచే సత్తా లేని బీజేపీ.. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నించి బోల్తాపడింది. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు బీజేపీ వేసిన వలను సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. ముగ్గురు బీజేపీ దూతలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా సీపీ స్టీఫెన్ రవీంద్ర మీడియాతో మాట్లాడారు. దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.తమను కొంతమంది ప్రలోభపెడుతున్నారని టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సమాచారం అందించారని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. డబ్బు, కాంట్రాక్టులు, ఇతర పదవులు ఇస్తామని ఆశచూపారని పేర్కొన్నారు. వారిచ్చిన సమాచారంతో ఫామ్ హౌజ్‌పై రైడ్ చేశామన్నారు. ఈ రైడ్‌లో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వీరిలో ఢిల్లీ నుంచి వచ్చిన పీఠాధిపతి రామచంద్ర భారతి అలియాస్ సతీశ్ శర్మ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరిపారని పేర్కొన్నారు. రామచంద్రభారతితో పాటు ఫామ్‌హౌజ్‌లో తిరుపతి నుంచి వచ్చిన సింహయాజులు, హైదరాబాద్‌కు చెందిన నందకుమార్ ఉన్నారని చెప్పారు. వీళ్లు ఏమని ప్రలోభ పెట్టారనే దానిపై విచారణ జరుపుతున్నామని.. వీరిపై లీగల్ యాక్షన్ తీసుకుంటామని పేర్కొన్నారు.

## టీఆర్ఎస్, బీజేపీలు కాంగ్రెస్ పార్టీని చంపాలని చూస్తున్నై

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీని చంపేందుకు టీఆర్ఎస్, బీజేపీలు కుట్ర చేస్తున్నాయని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. మునుగోడు ఉపఎన్నికలో బీజేపీకి 3వ స్థానం వస్తుందని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. సర్వే ఫలితాలు చూసి రాజగోపాల్ రెడ్డికి జ్వరం వచ్చిందని రేవంత్ రెడ్డి సెటైర్ వేశారు. బీజేపీ గెలవలేదని తెలిసే రాజగోపాల్ కేంద్ర బలగాలను మునుగోడుకు తీసుకొచ్చి.. కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. టీఆర్ఎస్ పార్టీపైనా రేవంత్ నిప్పులు చెరిగారు. అధికారంలోకి వచ్చి 8ఏండ్లు గడిచినా మునుగోడులోని గ్రామాలకు సరైన రోడ్లు కూడా వేయలేదని విమర్శించారు. జూనియర్, డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేస్తామన్న కేసీఆర్.. చివరకు యువకులను మద్యానికి బానిసలుగా మార్చారని మండిపడ్డారు. డిండి ప్రాజెక్టును పూర్తి చేయలేరు: రేవంత్మునుగోడును అభివృద్ధి చేయాలనుకుంటే పరిస్థితి వేరేలా ఉండేదని.. కాంగ్రెస్ కార్యకర్తలంతా సభకు తరలివచ్చి పాల్వాయి స్రవంతిని ఆశీర్వదించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఎస్.ఆర్.డి.పి ఫలాలు మహానగరానికి మహర్దశ






- నాగోల్ ఫ్లవర్ ను ప్రారంభించిన కేటీఆర్
- ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి
- తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వ్యూహాత్మక రహదారి అభివృద్ధి పథకంలో భాగంగా నిర్మాణమైన నాగోల్ ఫ్లైఓవర్ నేటి నుండి అందుబాటులోకి వస్తుంది.ఎస్.ఆర్.డి.పి ద్వార తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన మరో ఫ్లై ఓవర్ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.ఎల్బీ నగర్ - సికింద్రాబాద్ ల మధ్య ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు నాగోల్ వద్ద రూ.143.58 కోట్లతో నిర్మించిన 990 మీటర్ల పొడవు గల ఆరు లేన్ల ఫ్లై ఓవర్ ను మంత్రి కేటీఆర్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్‌ను నియంత్రించి వాహనాల రాకపోకలను సులువు చేసే లక్ష్యంతో వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి ప్రణాళిక (ఎస్ఆర్‌డీపీ)లో భాగంగా బల్దియా నిర్మిస్తున్న ఫ్లైఓవర్లు,అండర్‌పాస్‌ల పనులు పరుగులు పెడుతున్నాయి. ఎస్.ఆర్.డి.పి ఫలాలు మహానగరానికి మహర్ధశను తీసుకువస్తున్నాయి. నిత్యం పద్మవ్యూహాన్ని తలపించే ట్రాఫిక్ చిక్కులకు చెక్ పెడుతూ బ్రేకులు వేయకుండా సాఫీగా సాగిపోయేలా రాచమార్గాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి అని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లోని పలు చోట్ల ఉన్న రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కారం చేసి 4,5 రోజుల్లో తీపి కబురు అందిస్తానని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి,మేయర్ విజయ లక్ష్మి,ఎమ్మెల్సీలు మహేందర్ రెడ్డి,ఎగ్గే మల్లేశం, దయానంద్ గుప్త,జనార్ధన్ రెడ్డి,తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,పలు డివిజన్ ల అధ్యక్షులు, నాయకులు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

వరంగల్
జయశంకర్
భూపాలపల్లి..
మహాదేవపూర్ (మ)
మేడిగడ్డ బ్యారేజీ
8పిల్లర్ వద్ద
కుళ్లిపోయిన
మృతదేహం.



## పిట్లం మండలంలోని వివిధ గ్రామాలలో పూర్తయిన వరి కోతలు



కామరెడ్డి జిల్లా పిట్లం మండలంలోని పోతిరెడ్డిపల్లి తండా అన్నారం బ్రాహ్మణపల్లి కిష్టాపూర్ చిల్లరి సిద్ధాపూర్ రాంపూర్ గౌరారం గ్రామాలలో వరి కోతలు పూర్తి కొనుగోలుకు సిద్ధంగా ఉన్నాయని వెంటనే అధికారులు చొరవ తీసుకొని వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నారు అనంతరం వారు మాట్లాడుతూ వరికుప్పలు పోయడానికి స్థలాలు లేక రైతులు ఇబ్బందుల పడుతున్నారని వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లయితే స్థలాలు ఖాళీ ఐ వేరే వారికి వరి ధాన్యాన్ని కుప్పలుగా పోసుకోవడానికి స్థలం అందుబాటులో ఉంటుందని యువ రైతులు సైతం అంటున్నారు కావున అధికారులు గమనించి తొందరగా వారి ధాన్యాపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతుల కోరుతున్నారు

# బీజేపీ కి తగిన గుణపాఠం చెబుదాం

- ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కోవర్ట్ కోమటిరెడ్డి ఓటమి ఖాయం
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

మునుగోడు నియోజకవర్గంలోని చండూర్ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన రజక మరియు నాయి బ్రాహ్మణ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి హాజరై వారందరినీ ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్,వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్.సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ...తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నిక వెనుక ఉన్న ఆంతర్యం,అంతరార్థం మీ అందరికి తెలుసునన్నారు.గత మూడేండ్లుగా తనకు కావాల్సిన కాంట్రాక్టు కోసం బేరసారాలు జరిపి 18 వేల కోట్ల బేరం కుదరగానే పార్టీ మరి ఆయనేదో నేను సత్యహరిచంద్రుణ్ణి అనిపించుకోవడానికి రాజీనామా చేసిన రాజగోపాల్ రెడ్డి తన స్వార్థం కోసం ఉప ఎన్నిక తెచ్చిన విషయం మునుగోడు ప్రజలందరికీ తెలుసునన్నారు.మీరు అడిగిన అడగకపోయిన మీ కష్టం తెలిసిన నాయకుడిగా కేసీఆర్ మీ లాండ్రీ,సెలూన్ షాపులకు 250 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ను అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.అలాగే రజక సోదరులు కుల వృత్తికి సహకరించమని అడగకపోయిన ఆధునిక హంగులతో దోబీ ఘాట్లను నిర్మించి వారిని ఆత్మ గౌరవంతో కుల వృత్తిని చేసుకునేల ప్రోత్సహిస్తున్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఈ సందర్భంగా అండగా నిలవలన్నారు.అక్రమ కాంట్రాక్టు డబ్బు బలంతో ఉప ఎన్నిక తెచ్చి అదే డబ్బు బలంతో మీ దగ్గరికి వస్తున్న విష కమలపు అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి మీ ఓటుతో కచ్చితంగా బుద్ధి చెప్పాలన్నారు.అదే విధంగా మీరే స్టార్ క్యాంపెయినర్లుగా వ్యవహరించి తెరాస పార్టీని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చెన్నూరు శాసన సభ్యులు బాల్క సుమన్,వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి మరియు రజక,నాయి బ్రాహ్మణ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వరి,మిరప పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు





మండల పరిధిలోని వెంగన్నపేట, నూతనకల్ మరియు మంగాపురం గ్రామాల్లో వ్యవసాయ శాఖ మరియు కృషి విజ్ఞాన కేంద్రం, వైరా వారి ఆధ్వర్యంలో వరి మరియు మిరప పంటలను పరిశీలించడం జరిగింది. దీనిలో భాగంగా వెంకన్నపేట గ్రామంలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు తట్టుకునే ఇంప్రూవ్డ్ సాంబ వరి పంటను పరిశీలించడం జరిగింది.. అదేవిధంగా వైరా శాస్త్రవేత్త డాక్టర్. J హేమంత్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు, అగ్గి తెగులు మరియు మాని పండు తెగులు గమనించడం జరిగింది అని తెలియజేశారు. బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నియంత్రణకు గాను ప్లాంటోమైసిన్ లేదా పోష మైసిన్ 0.2 గ్రాములు లేదా అగ్రి మైసిన్ 0.4 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అలానే అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ 0.6గ్రాములు లేదా ఐసో ప్రో తయోలిన్ 1.5 ml లేదా కాసుగా మైసిన్ 2.5 ml లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అదేవిధంగా మానిపండు తెగులు నివారణకు గాను కార్బ ం & È ం 1 గ్రాము లేదా ప్రోపికొనజోల్ 1 ml లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.అదేవిధంగా మిరప పంటలో వేరు కుళ్ళు మరియు బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు గమనించడం జరిగిందని, వేరు కుళ్ళుతెగులు నివారణకు గాను కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బ ం & È ం 1 గ్రామం లీటరు నీటికి కలిపి తెగులు ఆశించిన మొక్కల మొదలు మరియు చుట్టుపక్కన మొక్కల మొదలు తడిచేలా పోయాలని సూచించారు అదేవిధంగా బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు నివారణకు గాను కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాములు ం స్ట్రెప్టో సైక్లిన్ 1 గ్రాములు 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కెవికె వైరా శాస్త్రవేత్తలు డాక్టర్ రవికుమార్, డాక్టర్ చైతన్య, తల్లాడ మండల వ్యవసాయ అధికారి MD తాజుద్దీన్, ఏఈఓ లు గురుమూర్తి,త్రివేణి రైతులు దుగ్గిదేవర నరసింహారావు,గాదే రాధాకృష్ణమూర్తి,గాదే నరసింహారావు,కటికి నరసింహారావు,గాదే నరేష్, గాదే రాంబాబు,అనుమోలు వెంకట రామారావు,పువ్వాళ్ళ నరసింహారావు,మల్లిడి వెంకటేశ్వరరావు,గుండ్లగాని నరసింహారావు,కొమ్మినేని వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ,కానిస్టేబుల్ నిరుద్యోగులకు న్యాయం చేయాలి




కేయు మొదటి గేటు వద్ద నిసరసన తెలియజేస్తూ నాగరాజు మాట్లాడారు ఇటీవల 7లక్షల మంది నిరుద్యోగులు రాసిన పోలీస్ ఎస్ఐ,కానిస్టేబుల్ రాత పరీక్షలు ఫలితాలు ప్రకటించారు.ఇందులో చాలా అవకతవకలు జరిగినవిఅని ముఖ్యంగా తప్పుడు ప్రశ్నలు ఇవ్వడం జరిగిందని అలాగే మల్టిపుల్ ప్రశ్నలు ఇవ్వడం జరిగిందని దీని మూలంగానే చాలా తక్కువ 1:2 రిజల్ట్ వచ్చిందని గ్రూప్ 1 పరీక్షలో 1:50 నిష్పత్తి చొప్పున ఫలితాలు ఇస్తారూ కానీ కానిస్టేబుల్ కు 1బీ12ఇచ్చారని కానిస్టేబుల్ కు కనీసం 50 శాతం ఫలితాలు తీస్తే ఎక్కువ శరీర దారుడ్యం గలా అభ్యర్థులు లభిస్తారని అని ప్రస్తుతం ఫలితాలలో జరిగిన అవకతవకలను సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు తీసుక్కోవలని పోలీసు నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ తప్పుగా ఇచ్చిన 22 ప్రశ్నలకు 22 మార్కులు ఇవ్వాలని, మార్కుల పరంగా క్వాలి ఫై అయినటువంటి ఎస్సి ఎస్టీ 40, బీసీ 50 ,ఓసి 60,పైగా మార్కులు వచ్చిన ప్రకటించిన ఫలితాలలో నెంబర్ లేదు,వీరందరి ఓఎంర్ రివ్యాలువేషన్ చేయాలని,మల్టీపుల్ ఆన్సర్స్ ఉన్న ప్రశ్నలు అన్నిటిని తొలగించి మార్కులు కలపాలి అని ప్రతి అభ్యర్థి మర్క్స్ లిస్ట్ రిలీజ్ చేయాలని, కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అశోక్,మహేష్,శివ,సురేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన వైరా ఏసీపీ రెహమాన్

తల్లాడ పోలీస్ స్టేషన్ ను వైరా ఏసీపీ రెహమాన్ బుధవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీకి తల్లాడ ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ కేసులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా రాత్రి వేళలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు

కేసులను తక్షణమే పరిష్కరిస్తున్న ఎస్సైతో పాటు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# పేద ప్రజల గోడును విస్మరించిన ప్రభుత్వాలు

- పేద ఇంటి స్థలాల నిర్మాణాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి
- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య డిమాండ్

ఇల్లందు: భద్రాద్రి జిల్లాలోని కామేపల్లి మండలంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా ఎన్ వి రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిబడిన కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) నాయకుడైన గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు ప్రభుత్వాలు ఇండ్ల స్థలాలు ఇవ్వక దశాబ్ద కాలం పాటు దాటిందని ,దీంతో పేద ప్రజలు ఇరుకు గదుల్లో జీవనాన్ని కొనసాగించాల్సి వస్తుందని అర్హులైన పేదలందరికీ ఇళ్లస్థలాలు తక్షణమే అందించాలని, ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఆర్థికంగా సహకరించాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం, చాలా పరిమిత స్థాయిలోనే వాటిని పేదలకు అందించారాని చెబుతూ, ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక పథకాలను ప్రవేశపెట్టి ఎన్నికలు అయిపోయాక పథకాలను అటుకెక్కిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాల ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం, రేషన్ కార్డు, ఆసరా పెన్షన్ లాంటి సమస్యలు వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ధరణి' రైతుని ఇబ్బంది పెట్టడానికే వచ్చిందని ధరణి కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



100 సంవత్సరాల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో వేలాదిమంది వీరులు తమ విలువైన జీవితాలను ప్రజల కోసం ప్రజా ఉద్యమాల కోసం అర్పించారని వారందరికి నివాళు లర్పించడం కోసం నవంబర్ ఒకటి నుంచి ఏడు వరకు గ్రామ గ్రామాన అమరవీరుల వర్ధంతి జరపాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య సిపిఐ ఎంఎల్ ప్రజాపంద ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్ పిలుపునివ్వడం జరిగింది. కామేపల్లిలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ భూమికోసం భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం ఆదిపత్యాలను సవాలు చేస్తూ భూస్వాములు పెత్తందారుల దాడులు ఎదుర్కొంటూ రాజ్య హింసలను ప్రతికటించుకుంటూ అనేకమంది వీరులు తమ విలువైన జీవితాలని ప్రజల కోసం దార పోసారని వారందరిని స్మరించుకొని వర్గ పోరాటాలు అభివృద్ధి కోసం ప్రజల్ని చైతన్యవంతం చేసే లక్ష్యంతో గ్రామ గ్రామాన సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో వేలాదిమందికి ఉండటానికి గూడుకానీ, పని దొరకని పరిస్థితి ఏర్పడిందని, అలాగే పని దొరికిన చోట శ్రమకు తగిన ప్రతిఫలం రావట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కష్టాలు, నష్టాలు కన్నీళ్లు కడగండ్లు పోయి అందరు సమానత్వంగా ఉండే సమ సమాజం కోసం మన పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. మన ప్రభుత్వాలు వీధులను ముస్తాబు చేస్తుంది కానీ అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా సరిగా అమలు చేయడం లేదని ఈ సందర్భంగావిమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్ మండల నాయకులు భీమిరెడ్డి రాము, చల్లా రాజు, లక్ష్మీ నర్స్, భాస్కర్, వేములపల్లి వీరన్న, భోగి భద్రయ్య, వడ్డే వెంకటేశ్వర్లు, బాలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలల్లో సీసీ కెమెరాలు, హెల్ప్ లైన్ ను కూడ ఏర్పాటు చేయాలి

**సిద్దపురం శ్రీకాంత్ మాదిగ**



పాఠశాలల్లో విద్యార్థులపై, మరియు మహిళ ఉపాధ్యాయులపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టెందుకు సీసీ కెమెరాలతో పాటు వారికి హెల్ప్ లైన్ సెంటర్ ల ఏర్పాటుకుదిశగా ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.
వేధింపులకు పాల్పడితే బాధితులు తమ పిర్యాదులు స్వచ్ఛందంగా ఇచ్చేందుకు చైల్డ్ (1098)మాదిరిగా ఒక హెల్ప్ లైన్ తో పాటు వేధింపులకు గురి చేస్తున్నవారు కింది స్థాయి నుంచి మొదలు కొని ప్రిన్సిపాల్ వరకు ఎవరైనా సరే వారికి సత్వరమే కఠినమైన శిక్ష పడేలా చట్టాలు తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ప్రతి పాఠశాలలల్లో ఒక పిర్యాదుల బాక్స్, వాటి పర్యవేక్షణ ఇప్పటిలా ఎం ఎంఈఓ కాకుండా ప్రత్యేకంగా డిఈఓ లాంటి అధికారి స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నాము. దీని అమలు విషయం పై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విద్యా శాఖ మంత్రి కి త్వరలో నివేదిక అందచేస్తమన్నరు.

# ఘనంగా యాదవ సర్దార్ సమ్మేళనం





హయత్ నగర్ డివిజన్ పరిధిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, కర్మనఘాట్ హనుమాన్ టెంపుల్ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్,ఉమా యాదవ్, మాజీ కార్పొరేటర్ చాలా తిరుమలరెడ్డి, ఉమేష్ యాదవ్, గజ్జి రమేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, గజ్జి శ్రీనివాస్ యాదవ్, గజ్జి భాస్కర్ యాదవ్, గడ్డం వెంకటేష్ యాదవ్, గడ్డం బాలకృష్ణ యాదవ్, గడ్డం సత్తయ్య యాదవ్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అసలైన చిరునామా టిఆర్ఎస్ పార్టీ

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి



పల్లెసీమల అభివృద్ధి తెలంగాణ పల్లెపల్లెనా స్పష్టంగా కనిపిస్తున్నదని, అభివృద్ధి కి అసలైన చిరునామా టిఆర్అస్ పార్టీ మాత్రమేనని మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. తుతకలాన్ గ్రామంలో తెరాసా పార్టీ గ్రామశాఖ అద్యక్షుడు సబ్బు యాదగిరి అద్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంతో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. పెంటకుప్పలు, పాడుబడిన ఇండ్లతో కునారిల్లిన పల్లెలు నేడు టిఆర్ఎస్ పాలనలో పల్లె ప్రగతితో రూపురేఖలు మార్చుకున్నాయని చెప్పారు. ప్రతి గ్రామానికి అద్భుతమైన రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటివసతి, నాణ్యమైన కరెంటు, పల్లె వనలు, చెత్త సేకరణకు ట్రాక్టర్లు, ప్రకృతి వనాలు, శ్మశానవాటికలు, డంపింగ్ యార్డు, పంచాయితీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లతో నేడు తెలంగాణ పల్లెప దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికమైన పాలనతో పల్లెలు, పట్టణాలు సమగ్రాభివృద్ధిని చవిచూడగలుగుతున్నామని చెప్పారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ఐదేండ్ల క్రితం. కంటే మెరుగుపడిన పల్లెలను చూసి తమకు ప్రజల్లో స్థానంలేకుండా పోతుందనే అక్కసుతో టిఆడన్ను విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. ఎవరెన్ని మాట్లాడినా ప్రతి పల్లెకు అభివృద్ధి, ప్రతి గడపకు సంక్షేమం చేదేవిదంగా కృషిచేసిన టిఆర్ఎస్ పార్టీ మరో ఇరవై ఏండ్లు అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వర్తించేశారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవతో నియోజక వర్గానికి విరివిగా విధులు రాబట్టి అభివృద్దిలో అగ్రగామిగా నిలబెట్టారని ఆయన కొనియాడారు. మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, సర్పంచ్ యాదగిరి, ఎంపిటిసి నాగమణి, సింగిల్విండో వైస్ చైర్మెన్ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ రాజిరెడ్డి, రైతుబంధు అద్యక్షుడు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బీరప్ప, గ్రామ ప్రధానకార్యదర్శి జగదీష్, వెంకటేష్, వీరయ్య, బోడసత్యం, వార్డు పబ్బులు పెద్ద సంఖ్యల కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యత చెల్లు.. అవినీతి ఫుల్లు

- నాసిరకం కంకరతో రోడ్డు వేసిన దుస్థితి..
- నాసిరకంగా డబుల్ రోడ్డు నిర్మాణ పనులు..
- పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు...
- కోట్ల అంచనాల పనుల్లో భారీగా అవినీతి...

రహదారులు ప్రగతికి చిహ్నాలు. అలాంటి డబుల్ రోడ్డు నిర్మాణం కాంట్రాక్టర్ల కక్కుర్తి..అధికారుల అవినీతికి చిహ్నంగా నిలవబోతోంది. నెక్కొండ మండల కేంద్రంలో కొత్తగా రోడ్డు నిర్మాణాలు చేపడుతూ ఇటు కాంట్రాక్టర్లు, అటు అధికారులు భారీగా అవినీతికి పాల్పడుతున్నారు. రోడ్డు నిర్మాణంలో నిబంధనలు పాటించడం లేదు. ఒక పక్క నిర్మిస్తుంటే.. మరో పక్క రోడ్డు దుస్థితికి అద్దం పడుతోంది.

**నెక్కొండలో:**
ఆర్అండ్‌బీ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. క్వాలిటీ కంట్రోల్ శాఖ తనిఖీలు లేవు. ఇంకేముంది.. పది కాలాల పాటు పదిలంగా ఉండాల్సిన రోడ్డు నిర్మాణంలో నాణ్యత డొల్లతనం.. అవినీతి మయం కనిస్తోంది. ఏడాది క్రితం నెక్కొండ వట్టి వాగు నుండి రైల్వే స్టేషన్ పరిధి వరకు మండలంలోని డబుల్ రోడ్డు నిర్మాణం పనులు మంజూరయ్యాయి. కోట్ల అంచనాల పనులు కాంట్రాక్టర్లు దక్కించుకున్నారు. సుమారు 2 కిలో మీటర్లు డబుల్ రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి.

**పనుల్లో కనిపించని నాణ్యత:**
ఇప్పటి వరకు చేపట్టిన పనుల్లో ఎక్కడా నాణ్యతా ప్రమాణాలు పాటించిన దాఖలాలు లేవు. వట్టే వాగు నుండి రైల్వే స్టేషన్ పరిధి వరకు వేసిన రోడ్డు పనుల్లో అప్పుడే తారు లేచిన దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ తోలి బర్మ్‌లను పూర్తి చేయాల్సి ఉండగా రోడ్డు పక్కన ఉన్న బురదమట్టిని జేసీబీలతో తీసి రోడ్డుకు ఇరువైపులా నింపారు. వర్షం వస్తే రోడ్డు ఇరువైపులా ఉన్న మట్టి కరిగి పోయి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు వాహనదారులు ఆరోపిస్తున్నారు. పనుల జరిగే సమయంలో ఆర్అండ్‌బీ అధికారులు లేకపోవడంతో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**నిబంధనలు ఏవీ!**
రోడ్డు పనుల్లో నిబంధనలు పాటించడం లేదు. అయితే ఈ రోడ్డు పనుల్లో వాడే కంకరలో నాణ్యత లేకపోవడంతో పిండిగా ఉండే కంకర వాడుతున్నట్లు తెలస్తోంది. రోడ్డు కంకర వేసి రోలింగ్ చేసే క్రమంలో వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయడం లేదు. రోడ్డు పనుల్లో అడుగడుగునా లోపాలు, అతుకుల రోడ్డు పనులు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల నాసిరకం రోడ్డు వేయడం వలన రోడ్డు వేసే మిషన్లు అందులో కుంగి ఇబ్బందులకు గురవుతున్నాయి. ఈ నాసిరకం రోడ్డు వలన రోడ్డు ముగిసిన అనంతరం బరువైన వాహనాలు ఆ రోడ్డు పై వెళ్లేటప్పుడు దెబ్బతినే ప్రమాదం ఉంది.

**ప్రమాదాల హెచ్చరిక బోర్డులేవీ!**
ఈ రోడ్డు పనులు జరుగుతున్న సమయంలో వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులను కాంట్రాక్టర్లు ఏర్పాటు చేయకపోవడంతో వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా హెచ్చరిక బోర్డులు లేకపోవడం పనులు జరిగే ప్రదేశం వద్ద అడ్డుగా ఏమి పెట్టకపోవడం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్టుగా కనబడుతుంది. నిత్యం ఈ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇకనైనా విధిగా పనులు జరిగే ప్రదేశంలో బోర్డులు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.







# మునుగోడులో గులాబీ జెండా ఎగరడం ఖాయం

## - రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త





22వేల కాంట్రాక్టు ఇస్తారనే బీజేపీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఉపఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి.టిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న మునుగోడు ప్రజలు.మునుగోడులో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.మునుగోడు ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా సంస్థాన్ నారాయణపురం లో ఆర్యవైశ్య సోదరీ సోదరుల ఇంటింటికీ వెళ్ళి ఉప్పల శ్రీనివాస్ గుప్త, సతీమణి ఉప్పల స్వప్న బొట్టు పెట్టి వచ్చేనెల 3న జరుగనున్న మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు.కాంట్రాక్టు కోసం కక్కుర్తి పడి బీజేపీలో చేరి మునుగోడు నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ఉపఎన్నికల్లో ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.22వేల కాంట్రాక్టు ఇస్తారనే కమిట్మెంట్ తో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారని ఆయన ఆరోపించారు. ఉప ఎన్నికలో గెలిచేందుకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి బరితెగింపునకు పాల్పడుతున్నారని విమర్శించారు. మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందడం ఖాయమని, రెండు, మూడు స్థానాలకు కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోటీ ఉందని ఆయన అన్నారు. టీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి చైతన్యపర్చాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశా, నిర్దేశం చేశారు. ఉపఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వలాభం కోసం ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పార్టీ మారారని విమర్శించారు.వ్యవసాయ రంగంలో అద్భుతాలను సృష్టించాలనే ఉద్దేశంతో కేసీఆర్ అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంఛార్జీ గా కొనసాగుతూ విశేష సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు.
రైతుల్లో నవచైతన్యానికి సీఎం కేసీఆర్ నాంది పలికారు.రైతు బంధు పథకం ద్వారా ప్రభుత్వం ఎకరాకు రూ.10వేలు పంట సాయం అందిస్తున్నదని రైతులను చైతన్యపరిచారు. అన్నదాత మృతి చెందిన వారం రోజుల్లో రైతు బీమా పథకం ద్వారా చనిపోయిన రైతు కుటుంబానికి సర్కారు రూ.5 లక్షలు అందజేస్తున్నదని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.రైతులు పండించిన పంటకు మార్కెటింగ్,గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే సీఎం కేసీఆర్ ఆకాంక్షకు అనుగుణంగా వ్యవసాయ రంగానికి కీలకంగా మారనున్న సాగునీరు, విద్యుత్, పెట్టుబడి సాయం,విత్తనాలు, ఎరువుల సాయం తదితర అంశాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ తో సుదీర్ఘంగా చర్చించి సమస్యల పరిష్కారంపై తనదైన ముద్ర వేశారు.మిషన్ భగీరథ పథకం ద్వారా అడుగంటిన 45వేల చెరువుల పునరుద్ధరణ కోసం కృషి చేశారు.24 గంటల ఉచిత విద్యుత్ గురించి అన్నదాతల్లో చైతన్యం పెంచారు.మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ ప్రాజెక్టులకు రూ.24,205 కోట్లు ఇవ్వాలని నితి అయోగ్ సిఫారసు చేసినా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ పేరును భారత్ రాష్ట్ర సమితిగా రూపాంతరం చేశారు. దేశ రాజకీయాల్లో తెలంగాణ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించనున్నారని ఆయన తెలిపారు. ఉపఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వలాభం కోసం ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పార్టీ మారారని విమర్శించారు.వ్యవసాయ రంగంలో అద్భుతాలను సృష్టించాలనే ఉద్దేశంతో కేసీఆర్ అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంఛార్జీ గా కొనసాగుతూ విశేష సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు.బిజెపి కి ఓటు వేస్తే, గ్యాస్ ధరలు, పెట్రోల్ ధరలు, నిత్యావసరాల ధరలు పెరుగుతాయి అని ఆయన తెలిపారు.16 లక్షల ఉద్యోగాలు దేశంలో ఖాళీ ఉన్నాయి.టిఆర్ఎస్ పార్టీ 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగింది అని ఆయన తెలిపారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే టిఆర్ఎస్ మధ్య, ప్రజల్ని మోసం చేసే బిజెపి మధ్య ఎన్నికలు అని ఆయన అన్నారు.రాజగోపాల్ రెడ్డి మోసం చేశారు, ఈసారి ప్రభాకర్ రెడ్డిని గెలిపించండి అని ఆయన కోరారు.కృష్ణా జలాలు తెచ్చి మునుగోడు ప్రాంతం సస్య శ్యామలం కావడం జరిగింది అని ఆయన అన్నారు.రైతుల్లో నవచైతన్యానికి సీఎం కేసీఆర్ నాంది పలికారు ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ పేరును భారత్ రాష్ట్ర సమితిగా రూపాంతరం చేశారు.దేశ రాజకీయాల్లో తెలంగాణ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించనున్నారని ఆయన తెలిపారు.సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రకటన అనంతరం దేశ వ్యాప్తంగా చర్చ కొనసాగుతోందన్నారు. రాజకీయంలో పెను ప్రకంపనలు చోటు చేసుకున్నాయని ఆయన అన్నారు.ఇప్పటికే అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలు కేసీఆర్ కు మద్దతుగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ సభ్యులు మురం చిట్టి రాములు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర తొలి మహిళ ఉప్పల స్వప్న, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజర్ చీఫ్ అడ్వైజర్ కలకొండ వాణి,సరిత,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ కూర నాగరాజు గుప్త, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ గుప్త,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ హైదరాబాద్ అధ్యక్షులు ఊట్కూరి శ్రీనివాస్ గుప్త,జిన్నం వేణు,కాచం కృష్ణమూర్తి, సాదు వెంకన్న,చిగుళ్లపల్లి గౌరీశంకర్,కటకం శ్రీనివాస్, నరేష్, టిఆర్ఎస్ నాయకులు,ఆర్యవైశ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరులకు మంజూరు చేసిన స్మశాన వాటికను అభివృద్ధికై

- మున్సిపాలిటీ చైర్మన్ కప్పరి స్రవంతి చందుకి వినతి పత్రం

గోశాల రోడ్డులో సర్వేనెంబర్ 38/2 ఖల్సా ఇబ్రహీంపట్నం లో క్రైస్తవుల పాస్టర్ అసోసియేషన్ కోరిక మేరకు ఐదు ఎకరాల భూమిని స్మశాన వాటికకు కేటాయించిన విషయం విధితమే. ఇప్పుడు ఆ ప్రాంతమంతా గుట్టలు రాళ్లు చెట్లతో నిండి పోయి ఖననం చేయడానికి వీలు లేకుండా ఉన్నందువల్ల పార్థివ దేహాలను ఖననం చేయడానికి వీలుగా అభివృద్ధి చేసి ఐదు ఎకరాల చుట్టూ ప్రహరీ గోడ, జెసిబి తో చదును చేయించి బోరు వేయించాలని, స్నానాల గదులు
తదితర అభివృద్ధి పనులు చేయించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతికి బుధవారం క్రైస్తవ పాస్టర్ అసోసియేషన్ సోదరులు వినతి పత్రం అందించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన చైర్మన్ క్రైస్తవ అభివృద్ధి కోసం తప్పక పాటు పడతామని మీరు కోరిన విధంగా అన్ని రకాల ఏర్పాట్లు త్వరలోనే చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.క్రిస్టియన్ నియోజవర్గం
మీడియా కోఆర్డినేటర్ చెరుకూరి రాజు,సైమన్ పీటర్, జయరాజ్,కర్ణాకర్,సత్యం మహేష్,కృష్ణ పాల్ దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com